సామాన్యుడి గొంతుగా.. సామాజిక సమర వేదికగా..

# మన చౌరాస్తా

The Complete News way

మన చౌరాస్తా Telugu News Channel

సంపుటి : 02 | సంచిక : 34 | ఎడిటర్ : ఉప్పలంచి నరేందర్ | శుక్రవారం | 16.05.2025




## సివిల్ దందాలో ఖాకీలు

### సెటిల్‌మెంట్లకు అడ్డాలుగా ఠాణాలు

- కేసుల తారుమారుతో చేతులు మారుతున్న లక్షల రూపాయలు
- మధ్యవర్తులను పెట్టుకుని 'మనీ' తరలింపు

జనగామ జిల్లాలోని పలు పోలీస్ స్టేషన్లు సివిల్ సెటిల్‌మెంట్లకు అడ్డాలుగా మారుతున్నాయా..? సివిల్ కేసులు, భూ తగాదాలు ఇక్కడ పరిష్కరించడబడవు అంటూ స్టేషన్ బయట బోర్డు పెడుతూనే.. వెనుక నుంచి సెటిల్‌మెంట్ల పర్వానికి దారులు తేరిచే ఉండును.. అంటున్నారా.. ? అంటే అవును అనే సమాధానం వస్తోంది. ఇటీవల కాలంగా జిల్లాలోని పలు ఠాణాల్లో ఈ దందాలు మరింత పెరిగి పోయినట్టు తెలుస్తోంది. మధ్యవర్తులను పెట్టుకుని మనీ తరలిస్తూ.. కాసులు పండించుకుంటున్న 'ఖాకీ'ల సివిల్ దందాలపై ప్రత్యేక కథనం రేపటి సంచికలో..

*- మన చౌరాస్తా, జనగామ ప్రతినిధి*

---

## కాళేశ్వరం అభివృద్ధికి రూ.200 కోట్లు

- సరస్వతీ పుష్కరాల్లో పుణ్యస్నానమాచరించిన సీఎం రేవంత్‌రెడ్డి
- స్వాగతం పలికిక మంత్రులు, ఆయల అధికారలు

2 లో





wanted
విలేకరులు కావలెను

మన చౌరాస్తా తెలుగు దినపత్రిక స్థాపించిన అనతి కాలంలోనే పాఠకుల విశేష ఆదరణ పొందుతూ డిజిటల్ మీడియా రంగంలో దూసుకెళ్తోంది. స్థానిక సమస్యలపై, రాజకీయ, ఎడ్యుకేషన్, ఆరోగ్యం, సినిమా వార్తలు అందిస్తూ అందరి మన్ననలు పొందుతూ ముందుకు సాగుతోంది. మా పత్రికలో పనిచేయుటకు అనుభవం, ఆసక్తి గల జిల్లా స్టాఫ్ రిపోర్టర్లు, మండల రిపోర్టర్లు కావలెను.. పూర్తి వివరాలకు ఈ కింది నంబర్లలో సంప్రదించగలరు.

manachourasta@gmail.com

8555800812 | 9676400812

సామాన్యుడి గొంతుగా.. సామాజిక సమర వేదికగా..
మన చౌరాస్తా
The Complete News way



# కాళేశ్వరం అభివృద్ధికి రూ.200 కోట్లు

## సరస్వతీ పుష్కరాల్లో పుణ్యస్నానమాచరించిన సీఎం రేవంత్‌రెడ్డి

**కాళేశ్వరం, మన చౌరాస్తా :**

కాళేశ్వరం పుణ్య క్షేత్రాన్ని పర్యాటక ప్రాంతంగా మరింత అభివృద్ధి చేసేందుకు రూ.200 కోట్లు ఇవ్వనున్నట్టు తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి ప్రకటించారు. కాళేశ్వర క్షేత్రంలో రాష్ట్ర ప్రభుత్వం అత్యంత వైభవంగా నిర్వహిస్తున్న సరస్వతి పుష్కరాలలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గురువారం పాల్గొని పుణ్యస్నానమాచరించారు. సాయంత్రం 4:15 గంటల కు హెలికాప్టర్ ద్వారా కాళేశ్వరం చేసుకున్న సీఎంకు దేవదాయ శాఖ మంత్రి కొండ సురేఖ, ఐటీ పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్ బాబు, మంత్రులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, పొన్నం ప్రభాకర్, దేవాదాయశాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ శైలజ రామయ్యర్ స్వాగతం పలికారు. త్రివేణి సంగమ నది ఒడ్డున ఏర్పాటు చేసిన సరస్వతి విగ్రహాన్ని ఆవిష్కరించారు. అనంతరం త్రివేణి సంగమ క్షేత్రంలో పుణ్యస్నానము ఆచరించి శ్రీ కాళేశ్వర ముక్తేశ్వర స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు. ముఖ్యమంత్రితో పాటు



పలువురు మంత్రులకు పండితులు మహాదాశిర్వాదాన్ని అందించారు. దేవాదాయశాఖ మంత్రి కొండ సురేఖ, ప్రిన్సిపల్ సెక్రెటరీ శైలజ రామయ్యర్ స్వామి వారి తీర్థ ప్రసాదాలతో పాటు పట్టు వస్త్రాలను అందజేశారు.అనంతరం భక్తులను ఉద్దేశించి మాట్లాడుతూ సరస్వతి పుష్కరాల ఏర్పాట్లు గణనీయంగా చేశారని భక్తులందరూ పుణ్యస్నానాలు ఆచరించి పునీతులు కావాలని కోరారు. కాళేశ్వరం పర్యాటక అభివృద్ధి కోసం మంత్రి శ్రీధర్ బాబు 100 కోట్లు అడిగాడని రాష్ట్ర ప్రభుత్వానికి తోడ్పాటు అందించే శ్రీధర్ బాబు నియోజకవర్గంలో ఉన్న శ్రీకాళేశ్వర క్షేత్రానికి పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దేందుకు గోదావరి పుష్కరాల వరకు రూ.200 కోట్లు మంజూరు చేస్తానని ప్రకటించారు. మంథని ప్రాంతం నుండి దేశ ప్రధానిగా పీవీ నరసింహారావు, రాష్ట్ర శాసనసభ స్పీకర్ గా దుద్దిల్ల శ్రీపాదరావులు ఎనలేని సేవలు అందించారని ఇప్పుడు మంత్రి శ్రీధర్ బాబు రాష్ట్ర ప్రభుత్వానికి తోడ్పాటున అందిస్తూ రాష్ట్ర ప్రగతిని ముందుకు తీసుకెళ్తున్నాడని కొనియాడారు. వచ్చే గోదావరి పుష్కరాలు కాళేశ్వరం క్షేత్రంలో అత్యంత వైభవంగా నిర్వహించేందుకు ప్రణాళికలు రూపొందించాలని దేవాదాయ శాఖకు సూచించారు. అనంతరం సరస్వతి ఘాటు వద్ద కాశీ నుంచి వచ్చిన పండితులతో నది హారతి కార్యక్రమంలో పాల్గొన్నారు.









Local News



# కొనుగోళ్లను వేగవంతం చేయాలి

## కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్

**రఘునాథపల్లి, మన చౌరాస్తా :** ధాన్యం కొనుగోళ్లను వేగవంతం చేయాలని కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ సూచించారు. గురువారం జిల్లాలోని రఘునాథపల్లి మండలంలోని గోవర్ధనగిరి, కుర్చపల్లి గ్రామ పంచాయతీల్లోని ధాన్యం కొనుగోలు కేంద్రాలను కలెక్టర్ ఆకస్మిక తనిఖీ చేపట్టారు. ఈ సందర్భంగా సంబంధిత రిజిస్టర్లను, ఓపీఎంఎస్ లో నమోదు చేసే ధాన్యం కొనుగోళ్లు, రైతుల వివరాలను, కేంద్రాల్లో ఆరబోసిన ధాన్యం తేమ శాతం, బరువు కొలిచే విధానం, రికార్డుల నిర్వహణ, రశీదుల జారీ గురించి కేంద్రాల నిర్వాహకులను అడిగి తెలుసుకున్నారు. ప్రణాళికాబద్ధంగా వ్యవహరిస్తూ ధాన్యం సేకరణ ప్రక్రియలో వేగం పెంచాలన్నారు. ధాన్యం బస్తాలను లారీల్లో వెంటనే సంబంధిత మిల్లులకు తరలించాలని కేంద్రాల నిర్వాహకులను ఆదేశించారు. ఎలాంటి అలసత్వం వహించరాదన్నారు. ఓపీఎంఎస్ లో రైతులు, ధాన్యం కొనుగోళ్ల వివరాలను ఎప్పటికప్పుడు నమోదు చేయాలని తెలిపారు. ఈ కేంద్రాల తనిఖీలో కలెక్టర్ వెంట తహసీల్దార్ మోసిన్, సంబంధిత అధికారులు ఉన్నారు.

# సీడ్ కంపెనీలకు మంత్రి సీతక్క హెచ్చరిక

### రైతులకు నష్టపరిహారం చెల్లించకపోతే క్రిమినల్ చర్యలు

**హైదరాబాద్, మన చౌరాస్తా :** హైదరాబాద్‌లోని అగ్రికల్చర్ డైరెక్టరేట్ కార్యాలయంలో విత్తన కంపెనీల ప్రతినిధులతో మంత్రి సీతక్క గురువారం సమావేశం అయ్యారు. వాజేడు, వెంకటాపూర్ మండలాలతో పాటు కన్నాయిగుడెంలో నకిలీ విత్తనాలతో నష్టపోయిన రైతులకు పూర్తి పరిహారం చెల్లించాలని కంపెనీ ప్రతినిధులను మంత్రి సీతక్క ఆదేశించారు. లేని పక్షంలో కంపెనీని బ్లాక్ లిస్టులో పెట్టి, క్రిమినల్ చర్యలు చేపడుతామని హెచ్చరించారు. విత్తన కార్పొరేషన్ చైర్మన్ అన్వేష్ రెడ్డి, ములుగు జిల్లా కలెక్టర్ దివాకరా, పలువురు వ్యవసాయ శాఖ అధికారులతో మంత్రి సీతక్క సమీక్ష సమావేశం నిర్వహించారు. సందర్భంగా పలు సీడ్ కంపెనీల తీరు పట్ల తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. క్షేత్రస్థాయిలో వ్యవసాయ శాఖ అధికారులను సమన్వయం చేసి.. నకిలీ విత్తనాలతో నష్టపోయిన పంటలను, రైతులను వివరాలను సేకరించి అనుగుణంగా రైతులకు కంపెనీల ద్వారా నష్టపరిహారం చెల్లించాలని జిల్లా కలెక్టర్కు మంత్రి సీతక్క ఆదేశాలు జారీ చేశారు. నకిలీ విత్తనాలను సరఫరా చేసే సహించేది లేదని.. క్రిమినల్ కేసులు నమోదు చేసి జైల్లో వేస్తామని మంత్రి సీతక్క హెచ్చరించారు.



# తహసీల్దార్ ఆఫీస్ ముందు సీపీఎం ధర్నా

**జనగామ, మన చౌరాస్తా :** జనగామ పట్టణంలో మూడో విడత ఇందిరమ్మ లబ్ధిదారులు నిర్మించుకున్న ఇంటికి నెంబర్లు వేసి కనీస సౌకర్యాలు కల్పించాలని కోరుతూ సిపిఎం పట్టణ కమిటీ ఆధ్వర్యంలో జనగామ తహసీల్దార్ కార్యాలయం ముందు మహాధర్నా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి సిపిఎం జనగాం పట్టణ కార్యదర్శి జోగు ప్రకాష్ అధ్యక్షత వహించగా ముఖ్యఅతిథిగా సిపిఎం జనగామ జిల్లా కార్యదర్శి మోకు కనక రెడ్డి హాజరై మాట్లాడుతూ గత సంవత్సర కాలం నుండి మున్సిపల్ కమిషనర్ నెంబర్లు వేయకుండా నిర్లక్ష్యంగా కాలయాపన చేస్తున్నారని ఆరోపించారు. అడిగినప్పుడల్లా కమిషనర్, తహసీల్దార్ ఒకరిపై ఒకరు చెప్పుకుంటూ చెప్పుకుంటూ వాయిదా వేస్తూ ప్రజలను ఇబ్బందులకు గురిచేస్తున్నారని అన్నారు. 2012- 2013 సంవత్సరం నాటి ప్రభుత్వం జనగామ పట్టణంలో ఇందులేని నిరుపేదలకు 114 మందికి ఇండ్ల స్థలాలు ఇచ్చి పట్టాలు ఇవ్వడం జరిగిందని, పట్టాలు ఇచ్చిన వారికి లోన్లు ఇవ్వకపోవడంతో ఇటీవల కాలంలో పేదలు తమ సొంత డబ్బుతో ఇంటి నిర్మాణం చేసుకున్నారని, అక్కడ ఉండటానికి కరెంటు సౌకర్యం మంచినీటి సౌకర్యం రోడ్లు లేక ఉండలేని పరిస్థితి ఉందన్నారు. ఇప్పటికైనా స్థానిక తహసీల్దార్, మున్సిపల్ కమిషనర్ కలిసి నెంబర్లు వేయాలి లేకపోతే ఆమరణ నిరాహార దీక్షకు చేస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో సిపిఎం జంగామ జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు రాపర్తి రాజు, జిల్లా కమిటీ సభ్యులు పోతుకులూరు పోతుకునూరి, ఉపేందర్ ఎండి అజారుద్దీన్, భూక్య చందు నాయక్, బిట్ల గణేష్, మూడో విడత ఇందిరమ్మ లబ్ధిదారుల అధ్యక్షులు కళ్యాణం లింగం, పాముకుంట్ల చందు, పగిడిపల్లి బాలమణి, బండ సౌందర్య, రమావత్ నిత్య నాయక్, ఎండి గౌసియా, ముసపట్ల జయ, ఎర్ర రజిత, ఎండి నాజియా, అంజమ్మ, భూనాద్రి వెంకటేష్, కచ్చ గళ్ళ వెంకటేష్, చిలివేరి ఉపేందర్, మాదాసి సుధాకర్, వెంగల్ దాస్ కుమార్, ఆర్య సంతోష, లావణ్య, పద్మ, మల్లేష్, బాలస్వామి, కవిత ఎల్లమ్మ తదితరులు పాల్గొన్నారు

# సప్లిమెంటరీ పరీక్షలను పకడ్బందీగా నిర్వహించాలి

## కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్



**జనగామ, మన చౌరాస్తా :** ఇంటర్మీడియట్ అడ్వాన్స్డ్ సప్లిమెంటరీ పరీక్షలను పకడ్బందీగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ అధికారులను ఆదేశించారు. గురువారం జిల్లాలోని కలెక్టర్ కార్యాలయం నుంచి జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ అధ్యక్షతన మే 2025 ఇంటర్మీడియట్ అడ్వాన్స్డ్ సప్లిమెంటరీ పరీక్షలపై సంబంధిత అధికారులతో గూగుల్ మీట్ ద్వారా సమన్వయ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ మే 2025 ఇంటర్మీడియట్ అడ్వాన్స్డ్ సప్లిమెంటరీ పరీక్షలు (థియరీ) ఈ నెల 22 నుంచి 28వ తేదీ వరకు నిర్వహించనున్నట్లు తెలిపారు. మొదటి ఏడాది పరీక్షలు ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకని, రెండో ఏడాది పరీక్షలు మధ్యాహ్నం 2:30 గంటల నుంచి సాయంత్రం 5:30 గంటల వరకు జరగనున్నాయన్నారు. జిల్లాలో ఏర్పాటు చేసిన 10 పరీక్ష కేంద్రాల్లో 2,383 మంది మొదటి సంవత్సరం విద్యార్థులు, 1,560 మంది రెండవ సంవత్సరం విద్యార్థులతో కలిపి మొత్తం 3,943 మంది ఈ పరీక్షలకు హాజరవుతున్నారని వెల్లడించారు. ఈ మేరకు 10 మంది చీఫ్ సూపరింటెండెంట్లు, 10 మంది డిపార్ట్‌మెంటల్ అధికారులు, ఒక అదనపు చీఫ్ సూపరింటెండెంట్ , ఒక కస్టోడియన్, ఒక ఫ్లయింగ్ స్క్వాడ్‌ను నియమించామన్నారు. నిర్దేశించిన మూడు మార్గాల ద్వారా ప్రశ్నపత్రాలను ఆయా పరీక్ష కేంద్రాలకు పటిష్ట భద్రత నడుమ చేరవేయాలన్నారు. ఆయా పరీక్షా కేంద్రాల్లో సీసీ కెమెరాలు సరి చూసుకోవాలన్నారు. విద్యార్థులు ఆయా పరీక్ష కేంద్రాలకు సకాలంలో చేరుకునే విధంగా అధిక సంఖ్యలో బస్సులు ఏర్పాటు చేయాలన్నారు. ఆరోగ్య సిబ్బంది సరిపడా ఔషధ నిల్వలతో కేంద్రాల వద్ద అందుబాటులో ఉండాలన్నారు. అలాగే www.tsbie.cgg.gov.in ద్వారా హాల్ టికెట్లను డౌన్‌లోడ్ చేసుకోవాలన్నారు. అదే విధంగా దివ్యాంగ విద్యార్థులకు స్క్రైబ్ సౌకర్యాన్ని కల్పించాలని, అందుకు సంబంధించిన పత్రాలను సమర్పించాలని, ప్రతి కేంద్రంలో ర్యాంప్ వసతి, తదితర మౌలిక సదుపాయాలను సమకూర్చాలని సూచించారు. విద్యార్థులు ఏమైనా సందేహాలు ఉంటే టెలీ మానస్ టోల్ ఫ్రీ నంబర్ 14416లో సంప్రదించాలని, తమ సమస్యలను నివృత్తి చేసుకోవాలని కోరారు. సమావేశంలో డీఐఈఓ జితేందర్ రెడ్డి, బీసీ సంక్షేమ అధికారి రవీందర్, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# సుందరీమణుల కాళ్లు కడిగించడం సరికాదు

## మహిళా మోర్చా జిల్లా అధ్యక్షురాలు కత్తుల లక్ష్మి



**జనగామ, మన చౌరాస్తా :** విదేశీ సుందరీమణుల కాళ్లను తెలంగాణ ఆడబిడ్డలతో కడిగించడాన్ని తాము ఖండిస్తున్నమని బీజేపీ జనగామ జిల్లా మహిళా మోర్చా అధ్యక్షురాలు కత్తుల లక్ష్మి అన్నారు. ఈ మేరకు గురువారం ఆమె ఒక ప్రకటన విడుదల చేశారు. అందాల పోటీల్లో భాగంగా రామప్ప దేవాలయ సందర్శనకు వచ్చిన సుందరీమణుల కాళ్లను తెలంగాణ ఆడపడుచుల చేత కడిగించి ఆత్మగౌరవాన్ని దెబ్బతీశారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇది ముమ్మాటికి తెలంగాణ ఆడబిడ్డల అవమానిండమే అన్నారు. మన ఆడబిడ్డలను, దళిత, గిరిజన మహిళలను బానిసలుగా చూస్తారా? అని ప్రశ్నించారు. సంప్రదాయాలను గౌరవించాలి తప్ప అవమానించడం సరికాదన్నారు. రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే క్షమాపణ చెప్పి, బాధ్యులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.




## మ్యాన్ ఆఫ్ ద మ్యాన్షన్ హౌజ్

నందమూరి బాలకృష్ణ ఓ పాపులర్ సంస్థకు బ్రాండ్ అంబాసిడర్‌గా చేస్తున్నారు. అది కూడా ఆయనకు నచ్చిన బ్రాండ్ కావడం విశేషం. ఇంతకు ముందు ఆయన కొన్ని యాడ్స్ చేసినా... ఇది మాత్రం సమ్‌థింగ్ స్పెషల్ అని చెప్పాలి. బాలయ్య చేసిన కొత్త యాడ్ తాజాగా విడుదల చేశారు. బాలయ్య కు ఇష్టమైన డ్రిరకింగ్ బ్రాండ్ ఏది? అనేది ప్రత్యేకంగా చెప్పాల్సిన పని లేదు. అమెరికా వెళ్లినా సరే తన వెంట మ్యాన్షన్ హౌస్ తీసుకుని వెళతారని ఇటీవల ఓ ఇంటర్వ్యూలో ఆయన చిన్న అల్లుడు చెప్పిన విషయం తెలిసిందే. కానీ ఎప్పుడూ దాని గురించి బాలయ్య తన నోటి వెంట చెప్పింది లేదు. కానీ ఈసారి ఏకంగా ఈ బ్రాండ్ పై యాడ్ చేసి షాక్ ఇచ్చాడు. ఈ యాడ్‌లో బాలయ్య లుక్ అదిరిపోయింది. అయితే ఆహా తెలుగు ఓటీటీలో ఆయన హోస్ట్ గా చేసిన 'అన్‌స్టాపబుల్' టాక్ షోకి మ్యాన్షన్ హౌస్ అడ్వర్టయిజింగ్ పార్ట్నర్ అయింది. అప్పుడు మొదటిసారి బాలయ్య నోటి వెంట మ్యాన్షన్ హౌస్ అని వచ్చింది. ఇప్పుడు డైరెక్ట్ గా ఆ సంస్థకు ఆయన ప్రచారం చేస్తూ ఒక వాణిజ్య ప్రకటన చేయడం విశేశం ప్రజంట్ ఈ యాడ్ వైరల్ అవుతుంది.